క్లుప్తంగా

నిరుద్యోగుల సమస్యలపై పోరాటం



మాట్లాడుతున్న గురువారెడ్డి

గజ్వేల్: నిరుద్యోగుల సమస్యలపై పోరాటాలను ముమ్మరం చేస్తామని బీజేపీ సీనియర్ నాయకులు గురువారెడ్డి తెలిపారు. ఆదివారం గజ్వేల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో 30లక్షల మంది నిరుద్యోగులు ఇబ్బందిపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు అండగా బీజేపీ నుంచి రాజీలేని పోరాటాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 9న గజ్వేల్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నందన్‌గౌడ్, రామ్‌మోహన్, సాయికుమార్, యెల్లు రాంరెడ్డి, నలగామ శ్రీనివాస్, కుడిక్యాల రాములు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

మాతమ్మ ఆలయ ఉత్సవాల్లో జెడ్పీటీసీ పూజలు



మాతమ్మ ఆలయంలో జెడ్పీటీసీ కొండల్‌రెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): మండల పరిధిలోని రేబర్తి గ్రామంలో మాతమ్మ ఆలయ ఉత్సవాల్లో మద్దూరు జెడ్పీటీసీ కొండల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందించి, ఘనంగా సన్మానించారు.

నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న ప్రభుత్వాలు



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

గజ్వేల్‌రూరల్: నిరుద్యోగ యువతను మోసం చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పబ్బం గడుపుతున్నాయని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఆదివారం గజ్వేల్‌లో డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి నివాసంలో నిరుద్యోగ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ నోటిఫికేషన్లు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. 9ఏళ్లు గడిచినా వారు చేసిందేమి లేదన్నారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో కాంగ్రెస్ నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మల్లేశంగౌడ్, నక్క రాములు, ఆంజనేయులు పాల్గొన్నారు.

దళితులపై కేసులను ఎత్తివేయాలి



మాట్లాడుతున్న శంకర్

మిరుదొడ్డి(దుబ్బాక): అంబేద్కర్ విగ్రహాన్ని మాయం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన 28 మంది దళితులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తేయాలని డీబీఎఫ్ (దళిత బహుజన ఫ్రంట్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన చలో ధర్మారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాయమైన విగ్రహాన్ని ఏర్పాటు చేసేవరకూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎంపీటీసీ చెప్యాల శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు సూకూరి ప్రవీణ్, అస్క స్వామి, కిరణ్, భిక్షపతి, చెప్యాల యాదగిరి, పర్శరాములు, కనకయ్య, మల్లేశం, ప్రసాద్ పాల్గొన్నారు.

'కిరణ్‌కుమార్ సేవలు మరువలేనివి'

సిద్దిపేటరూరల్: యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కిరణ్‌కుమార్ ఆర్టిజన్‌ల కోసం చేసిన సేవలు మరువలేనివని ఆర్టిజన్ సెక్షన్ డివిజన్ అధ్యక్షుడు కనకరాజు అన్నారు. సోమవారం నారాయణరావుపేట, సిద్దిపేటరూరల్ మండలాల ఆర్టిజన్ సెక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కిరణ్‌కుమార్ 4వ వర్ధంతి వేడుకలను రాఘవాపూర్ సబ్‌స్టేషన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండల శాఖ అధ్యక్షుడు భూంరెడ్డి, జనరల్ సెక్రటరి స్వామి, లక్ష్మారెడ్డి, భూపాల్‌రెడ్డి, కర్ణాకర్, రాజు, పాల్గొన్నారు.

వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠోత్సవం



పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి



అక్కన్నపేట(హుస్నాబాద్): పోతారం(జే) బోనాలతో వస్తున్న మహిళలు

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలం కోనాయిపల్లిలో ఆదివారం బొడ్రాయి ప్రతిష్ఠోత్సవం వైభవంగా జరిగింది. ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పిస్క అమరేందర్, తొగుట సీఐ కమలాకర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్ దంపతులు మిట్టపల్లి వసంత రుషీ, ఎంపీటీసీ దంపతులు విరుపాక ప్రణవీ శ్రీనివాస్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల సంక్షేమానికి ఈ విగ్రహ ప్రతిష్ఠ నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టరు లగిశెట్టి కనకయ్య నాయకులు హైమద్, సురేష్‌రెడ్డి, కరుణాకర్, నాగరాజుగౌడ్, రమేష్, రాములు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

వీరన్నపేటలో..

వీరన్నపేటలో బొడ్రాయి ప్రతిష్ఠించేందుకు ఆదివారం భూమి పూజ నిర్వహించారు. పెద్దమనుషుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కొండపాక బిక్షపతి, ఎంపీటీసీ ఎలికట్టె శివశంకర్, ఉపసర్పంచ్ గౌండ్ల వెంకటేష్, దుర్గమ్మ గుడి కమిటీ సభ్యులు భూమి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు దాతలు దుర్గమ్మ గుడి నిర్మాణానికి విరాళాలు అందజేశారు. కేశవాపూర్ సర్పంచ్ గిద్దల రమేష్ రూ.50,116లు, వీరన్నపేట గ్రామానికి చెందిన కేసరి నర్సింహులు రూ.20,116లు, బొందుగుల సిద్దయ్య విశ్రాంత ఇంజనీర్ రూ.10వేలు, చుంచనకోట సర్పంచ్ ఆది శ్రీనివాస్ రూ.10,116లు విరాళాలు అందజేశారని కమిటీ సభ్యులు తెలిపారు.

బొడ్రాయి ప్రతిష్ఠలో కొండల్‌రెడ్డి

చేర్యాల(సిద్దిపేట): శభాష్‌గూడెంలో జరిగిన బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమానికి కాంగ్రెస్ జెడ్పీ ఫ్లోర్ లీడర్ గిరి కొండల్‌రెడ్డి హాజరయ్యారు. ఆదివారం నిర్వహించిన పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ అమ్మవార్ల దీవెనలతో చల్లగా ఉండాలని వేడుకున్నానన్నారు. అనంతరం కొండల్‌రెడ్డిని గ్రామస్తులు శాలువా కప్పి సన్మానించారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండలం పోతారం(జే) గ్రామంలో ఆదివారం బొడ్రాయి, భూలక్ష్మి, మహాలక్ష్మీ దేవతలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరివేద ప్రమీల, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కరివేద నరేందర్‌రెడ్డి, నాయకులు రంగు యాదగిరి, బండి కుమార్, గ్రామ పంచాయతీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



మాట్లాడుతున్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాక: సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయపోల్ మండల పరిధిలోని చిన్న మాసన్ పల్లి, రాంసాగర్ గ్రామాల్లో పెద్దమ్మ తల్లి విగ్రహ ఆవిష్కరణలో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలతో సస్యశ్యామలం కావాలని అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారు. మండె ఎండల్లో కూడా చెరువుల్లో, కుంటల్లో నీళ్లు పొంగి పొర్లుతున్నాయని ఇది కేవలం కేసీఆర్ పట్టుదలతోనే సాధ్యమైందన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు, ఎందరో ముఖ్యమంత్రులు వచ్చినా ఎవరు కూడా ముదిరాజ్ కులస్తులను పట్టించుకోలేదని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ ముదిరాజ్‌ల అభివృద్ధికి ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసి అండగా నిలిచారన్నారు. అనంతరం దౌల్తాబాద్, రాయపోల్ మండలాల ఎరుకుల కులస్తులు కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించి త్వరలోనే మంజూరు చేయిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, సర్పంచ్‌లు బుచ్చమ్మ, సంధ్యారాణి, గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ, పాల్గొన్నారు.

'బీజేపీ నాటకాలు తెలంగాణలో సాగవు'

దుబ్బాకటౌన్: బీజేపీ కపట నాటకాలు తెలంగాణలో సాగవని ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం దుబ్బాక పట్టణంతో పాటుగా మండలంలోని పలు గ్రామాల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీజేపీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన తెలంగాణలో మూడోసారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి, జెడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండెల్లి ఎల్లారెడ్డి, రొట్టె రాజమౌళి, కొత్త కిషన్‌రెడ్డి, బానాల శ్రీనివాస్, కౌన్సిలర్లు ఆస యాదగిరి, ఆస స్వామి, ఇల్లందుల శ్రీనివాస్, నిమ్మ రజితగిరి, ఎంగారి స్వప్న రాజిరెడ్డి, గోనెపల్లి దేవలక్ష్మీ సంజీవరెడ్డి, లొంక రాజవ్వ లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం



చేర్యాల(సిద్దిపేట): మాట్లాడుతున్న కళావతి

కొమురవెల్లి(సిద్దిపేట): కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తుందని సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. ఆదివారం మేడే వారోత్సవాల ముగింపు సందర్భంగా శిబిరం వద్ద అంబలి ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను తుంగలో తొక్కుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాంసాగర్ సర్పంచ్ రవీందర్, సనాది భాస్కర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, తేలు ఇస్తారి, బక్కెల్లి బాల కిషన్, తాడూరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ

దుబ్బాకటౌన్: ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా సీఐటీయూ నిరంతరం పోరాడుతుందని జిల్లా కోశాధికారి గొడ్డుబర్ల భాస్కర్ అన్నారు. ఆదివారం దుబ్బాక పట్టణంలో మేడే వారోత్సవాలు ముగింపు సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యకరమంలో నాయకులు చంద్రారెడ్డి, భాస్కర్, నవీన, మల్లేశం, శ్రావణ్, రాజు, నర్సింలు, యాదగిరి తదితరులు ఉన్నారు.

చేర్యాల(సిద్దిపేట): మే డే స్ఫూర్తితో కార్మికులంతా ఏకమై పోరాటాలు చేయాలని శ్రామిక మహిళా నాయకురాలు, మాజీ జెడ్పీటీసీ దాసరి కళావతి పిలుపునిచ్చారు. పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన మే డే ప్రతిమను ఉత్సవ కమిటీ నాయకులు కళావతికి బహుకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆధ్యాత్మిక, మూఢనమ్మకాలను రూపుమాపాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వెంకట్‌మావో, మల్లేశం, చందు, శ్రీహరి, ప్రభాకర్, కనుకవ్వ, శోభ, కరీం, నర్సిరెడ్డి, భాస్కర్, కుమార్, రంజిత్‌రెడ్డి, నర్సింహులు, అశోక్, రాములు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం



విఠలాపూర్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

చిన్నకోడూరు(సిద్దిపేట): విఠలాపూర్‌లో ఆదివారం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పించేందుకే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఎంపీటీసీ సరిత సాగర్ రెడ్డి, ఏపీఎం మహిపాల్, సీసీలు పాల్గొన్నారు.

తొగుట(దుబ్బాక): జప్తిలింగారెడ్డిపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ జ్యోతిమల్లారెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలన్నారు. ఉప సర్పంచ్ సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **నేత్రపర్వంగా వేణుగోపాలుని వాహన సేవ**



వర్గల్(గజ్వేల్): వర్గల్ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా నిర్వహించారు. ఆదివారం ఆలయంలో కొలువుదీరిన శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి మూల విరాట్టులకు అర్చక స్వాములు అభిషేకం నిర్వహించారు. శనివారం రాత్రి గరుడ వాహన సేవ వైభవంగా జరిగింది.

◆ **బీఎస్పీ సభకు తరలిన నాయకులు**

బెజ్జంకి(సిద్దిపేట): బీఎస్పీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ బరోసా సభకు బెజ్జంకి నుంచి తరలివెల్లారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిశాని రామచంద్రం మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, మారుతి, బొనగిరి ప్రభాకర్, నిశాని రాజమల్లు, సుమలత, వెంకన్న, తిరుపతి, నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

◆ **నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం**

తొగుట(దుబ్బాక): కోటిలింగాల దేవాలయంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం10.00 గంటలకు నిర్వహించే సమావేశానికి మెదక్ ఎంపీ, జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు.

◆ **వంతెన నిర్మాణంతో తొలగనున్న ఇబ్బందులు**

చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూరు నుంచి చౌడారం, ఇబ్రహీంనగర్ నుంచి గోనెపల్లి గ్రామాల మధ్య వంతెన లేకపోవడంతో వర్షాలు పడి వాగులు పారడంతో రాకపోకలు నిలిచిపోయేవి. రైతులు పండించిన పంటలను తీసుకువెళ్లేందుకు ఇబ్బందులు పడేవారు. మంత్రి హరీశ్‌రావు దీనికోసం రూ.7.15 కోట్లు మంజూరు చేశారు. దీంతో త్వరలోనే అందుబాటులోకి రానుంది.

◆ **ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జిల్లావ్యాప్తంగా కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు అడ్మిషన్లకోసం ముందస్తు ప్రచారాలు నిర్వహిస్తున్నారని వారిపై చర్యలు తీసుకొని, విద్యా సంస్థల గుర్తింపులు రద్దు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) సిద్దిపేట జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్దన్ డిమాండ్ చేశారు. ఆదివారం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగెం మధు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్‌లతో కలిసి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.

◆ **ఆలయ నిర్మాణానికి భూమి పూజ**

బెజ్జంకి(సిద్దిపేట): నర్సింహులపల్లె ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి ఆదివారం ఎంపీపీ లింగాల నిర్మల భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మొండయ్య, ఏఎంసీ చైర్మన్ కచ్చు రాజయ్య, ఎంపీటీసీ కొలిపాక రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ హరికృష్ణ, అర్జున్, లక్ష్మన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

◆ **నూతన కార్యవర్గం**

సిద్దిపేటకమాన్: సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం గాంధీ చౌక్ వ్యాపార సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పాల సాయిరాం, అధ్యక్షుడిగా నగేశ్, ఉపాధ్యక్షుడిగా ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా రాజు, సహాయ కార్యదర్శిగా నాగరాజు, కోశాధికారిగా భాస్కర్, సభ్యులుగా కన్నయ్య, గణేశ్, అమర్‌నాథ్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

◆ **దుబ్బాక అభివృద్ధే ధ్యేయం**

దుబ్బాకటౌన్: దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. ఆదివారం దుబ్బాక పట్టణంతో పాటుగా మండలంలోని వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధిపై ప్రభుత్వం వివక్ష చూపుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అంబటి బాలేష్‌గౌడ్, సుభాష్‌రెడ్డి, ఎస్ఎన్ చారి, సుంకోజి ప్రవీణ్ కుమార్, ఉన్నారు.

◆ **తొగుటలో..**

తొగుట(దుబ్బాక): కాన్గల్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన ప్రశాంత్‌గౌడ్ నిశ్చితార్థం కార్యక్రమానికి దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. బీజేపీ కార్యకర్తలు గొరని నర్సింలు, చంతిమడక అజయ్ కుటుంబాల ఇళ్లకు వెళ్లి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఉప సర్పంచ్ శ్రీకాంత్‌గౌడ్, చందుగౌడ్, రాజు, స్వామి, పాల్గొన్నారు.

◆ **విద్యుత్ సరఫరాలో అంతరాయం**

మద్దూరు(హుస్నాబాద్): దూళ్మిట్ట మండల కేంద్రంలో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏఈ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

◆ **అర్బన్ ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక**

సిద్దిపేటఅర్బన్: సిద్దిపేట అర్బన్ మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా బైరి సతీష్, కార్యదర్శిగా గుజ్జరి అరుణ్ కుమార్, కోశాధికారిగా బొగ్గుల సంతోష్ కుమార్, గౌరవ సలహాదారుగా పోతురాజు రమేష్, ఉపాధ్యక్షుడిగా మరుపల్లి స్వామి గౌడ్, సహాయ కార్యదర్శిగా రామసాగరం జైపాల్ రెడ్డి, కమిటీ సభ్యులుగా జొంగోని నరేష్ గౌడ్, బండి పల్లి శ్రీనివాస్ గౌడ్, కెమ్మసారం శ్రీనివాస్, జవ్వాజి మహేశ్, అందే అంకుష్, భూపల్లి శ్రీకాంత్, మట్టె రమణారెడ్డిలను ఎన్నుకున్నారు.

◆ **యోగాతో ఆరోగ్యం**

సిద్దిపేటఅర్బన్: యోగాతో ఆరోగ్యం చేకూరుతుందని శిక్షకులు మధుసూదనాచార్యులు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూర్ సమీపంలోని గోకుల ఆశ్రమంలో ఆదివారం యోగా శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని 98 ప్రభుత్వ పాఠశాలలో ఉచిత యోగా ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజూ ఉదయం7.30నిమిషాల వరకూ రావాలన్నారు. ఐదు రోజులపాటు శిక్షణ ఉంటుందన్నారు. ట్రస్టు సభ్యులు రాజన్, పల్లె శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ అంజనేయులు, డాక్టర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ అభివృద్ధికి ఏం చేశారు?

మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్



మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్: బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హుస్నాబాద్‌ను సిద్దిపేట జిల్లాలో కలిపిన నాటి నుంచి ఇప్పటి వరకూ సంక్షేమం కొరవడిందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే పాలిటెక్నిక్ కళాశాల, రెవెన్యూ డివిజన్, గండిపల్లి, గౌరవెల్లి ప్రాజెక్టులు, మోడల్ స్కూల్స్, కస్తూర్బా విద్యాలయాలను తీసుకొచ్చామన్నారు. ఇటీవల హుస్నాబాద్ మనబడి వజ్రోత్సవాల వేడుకల్లో ఈ ప్రాంతానికి వెటర్నరి కళాశాల కావాలని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అడిగారని, కానీ ప్రజలు మాత్రం మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయాలని వారు కోరుకుంటున్నట్టు గుర్తు చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి ఏం చేశారో మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే సతీష్‌కుమార్, మాజీ ఎంపీ వినోద్‌కుమార్ చెప్పాలని డిమాండ్ చేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



హెచ్‌ఎంకు సీసీ కెమెరాలను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

కోహెడ(హుస్నాబాద్): కోహెడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1997–98 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి, శారద, లక్ష్మారెడ్డి, సరోజినీదేవి, అబ్దుల్ అజీ, ప్రభాకర్‌రెడ్డిలను విద్యార్థులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. పాఠశాలలో కలియ తిరిగారు. చిన్ననాటి మధురానుభూతులను వారు స్మరించుకున్నారు. పాఠశాలకు రూ.1లక్ష విలువగల సీసీ కెమెరాలను హెచ్‌ఎం రాయిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెరియాల సాగర్‌రావు, ముంజ మల్లికార్జున్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, ముత్త రవికుమార్, గొట్టం తిరుపతిరెడ్డి, లక్ష్మి, ఉమా, స్వరూప, స్వర్ణలత పేర్కొన్నారు.

కంఠమహేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠకు భూమిపూజ



భూమి పూజ చేస్తున్న సర్పంచ్ రమేశ్

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం పందిల్ల రేణుకా ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో కంఠమహేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠకు ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేశ్ మాట్లాడుతూ గీతకార్మికుల కుల దైవం రేణుకా ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం విగ్రహ ఏర్పాటుకు సర్పంచ్ రూ.75వేలు విరాళం అందజేశారు. గ్రామంలో దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు.

బాల్య మిత్రుని కుటుంబానికి సాయం



నంగునూరు: సాయం అందజేస్తున్న స్నేహితులు

నంగునూరు(సిద్దిపేట): గుండె పోటుతో మరణించిన బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదర్శంగా నిలిచారు చిన్న నాటి మిత్రులు. అంక్షాపూర్ గ్రామానికి చెందిన మడిపల్లి రాజలింగం వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొన్ని రోజుల కిందట గుండెపోటుతో రాజలింగం మృతి చెందాడు. నర్మేట ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న బాల్య స్నేహితులు మృతుడి కుటుంబ పరిస్థితి తెలుసుకొని ఆదివారం రూ. 25వేల ఆర్థిక సాయం అందజేశారు.

మిరుదొడ్డి(దుబ్బాక): అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రానికి చెందిన పర్స మురళి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాల పాలయ్యాడు. చికిత్స పొందుతున్నాడనే విషయం తెలుసుకున్న మెదక్ ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య ఆదివారం ఆయన్ని పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్, జెన్నారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మిల్లర్ల దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

వైఎస్ఆర్‌టీపీ హుస్నాబాద్ ఇన్‌చార్జి మల్లికార్జున్‌రెడ్డి



మాట్లాడుతున్న అయిలేని మల్లికార్జున్‌రెడ్డి

అక్కన్నపేట(హుస్నాబాద్): ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే మిల్లర్ల దోపిడీని అరికట్టడంలో అధికారులు, ప్రభుత్వం విఫలం చెందారని వైఎస్ఆర్‌టీపీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే మద్దతు ధర దక్కుతుందని ఆశతో తీసుకొస్తే రైతులకు మిల్లర్లు సవాలక్ష ప్రశ్నలు వేస్తూ కొర్రీలు పెడుతున్నారన్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పరామర్శ

టేక్మాల్(మెదక్): మండలంలోని బొడ్మట్‌పల్లి వీరభద్రాలయ అర్చకుడు జంగం చిన్నవీరన్న స్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ ఆదివారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వీరన్నస్వామి భార్య శివనీల, కూతురు శివానీల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట దామోదర రాజనర్సింహ కూతురు త్రిష, గ్రామ నాయకులు ఉన్నారు.

కూచారంలో స్వచ్ఛభారత్

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు ఆదివారం గ్రామంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువజన భవనం వద్ద, గ్రామ మహిళా సమైఖ్య భవనం పరిసరాల వద్ద 264వ వారంలో భాగంగా పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించారు. చెత్త, చెదారాన్ని సేకరించి డంప్ యార్డ్‌కు తరలించారు. అలాగే వీధులను యువత శుభ్రం చేశారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాక: రాయపోల్ మండలం చిన్న మాసాన్‌పల్లి గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి కల్యాణ మహోత్సవానికి ఆదివారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని రామ్‌సాగర్ గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ బాధ్యులు ఆయనకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

కొనసాగుతున్న వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు



శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని దొంతి వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. ఏటా 10 రోజుల పాటు బ్రహ్మోత్సవాల నిర్వహణలో భాగంగా నిత్యపూజ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి. ఆలయ అర్చకుడు గోపాలశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు పల్లకి సేవ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు వేణుగోపాలస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్య ఘట్టంలో భాగంగా సోమవారం రథోత్సవం నిర్వహించనున్నారు.